# చెంగున చెంగున Lyrics in Telugu

చెంగున చెంగున
నల్లని కనుల రంగుల వాన
చిరు చిరు నవ్వుల మువ్వలు
చిందులు చిందెను పెదవుల పైన

ఎర్రని సిగ్గుల మొగ్గలు
మగ్గెను బుగ్గలలోన
ముసిరిన తెరలు తొలిగి
వెలుగు కురిసె వెన్నెలతోన

మళ్ళీ పసిపాపై పోతున్నా
తుళ్ళి తుళ్ళింతలతో తెల్లాన
భారత్ల్యిరిక్స్.కోమ్
వెళ్లే ప్రతి అడుగు నీవైపేనా
మళ్ళీ ప్రతి మలుపు నిను చూపేనా

ప్రాయమంత చేదేననుకున్నా
ప్రాణమొచ్చి పువ్వులు పూస్తున్నా
నాకు తగ్గ వరుడేడనుకున్నా
అంతకంటే ఘనుడిని చూస్తున్నా

నా ఇన్ని నాళ్ళ మౌనమంతా
పెదవంచు దాటుతుంటే
తరికిట తకధిమి నేడిక నాలోనా

ఎలాగ ఇప్పుడు మలుపు తిరుగును
ప్రయాణమన్నది చెప్పగలమా
ఎలాగ ఎవ్వరు పరిచయాలే
ఏ తీరుగ మారునో చెప్పగలమా

ఎలాగ ఇప్పుడు మలుపు తిరుగును
ప్రయాణమన్నది చెప్పగలమా
ఎలాగ ఎవ్వరు పరిచయాలే
ఏ తీరుగ మారునో చెప్పగలమా

మేఘం నీది కడలి ఆవిరిదే కాదా
కురిసే వానై తిరిగి రాదా, ఆ ఆ
నాలో మెరిసే మెరుపు మరి నీదే కాదా
మళ్ళీ నిన్నే చేరమంటోందా

ప్రశ్నలు ఎన్నో
నా మనసు కాగితాలు
బదులిలా సులువుగా దొరికెను నీలోనా

ఎలాగ ఇప్పుడు మలుపు తిరుగును
ప్రయాణమన్నది చెప్పగలమా
ఎలాగ ఎవ్వరు పరిచయాలే
ఏ తీరుగ మారునో చెప్పగలమా.

*More Lyrics from Varudu Kaavalenu*

BHARAT lyrics